**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.09.2018.**

# "చేరువ నేర నియంత్రణ అవగాహన రథం" ద్వారా వివిధ అంశాల గురించి ప్రజలకు అవగాహన కలిగించిన పోలీసులు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సంబంధించి పలు సంస్థాగతమైన వినూత్న చర్యలు తీసుకుని, ప్రజలకు భద్రల కల్పించి, భద్రతా భావాన్ని కలిగించేందుకు అలాగే సత్వర స్పందన, వేగవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించడానికి కృషి చేయడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో నేరాలు జరిగిన తరువాత దర్యాప్తు చేసేకంటే, అవి జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అడ్డుకట్ట వేయాలనే ప్రధాన ఉద్దేశ్యంతో నగర పోలీస్ కమీషనర్ శ్రీ సి. హెచ్.ద్వారకా తిరుమలరావు గారి ఆధ్వర్యంలో "చేరువ" కార్యక్రమంలో భాగంగా నేర నియంత్రణ అవగాహన రథాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ఆర్.పి.ఠాకూర్ ఐపిఎస్ గారు లాంచనంగా ప్రారంభించగా నగర రహదారులపైకి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ప్రజల కోసం పోలీస్ శాఖ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలు, వాటి ద్వారా అందించే సేవలు, పని తీరు మరియు విధి విధానాల గురించి ఈ వాహనానికి అమర్చిన ఎల్‌సిడి టివి ద్వారా విస్తృతమైన ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కలిగించడంతో పాటు వారిని అప్రమత్తం చేయడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో ది.09.09.2018న కూర్మయ్య వంతెన కూడలి, క్రొత్త వంతెన సెంటర్ మరియు గాలాబీతోట ప్రాంతాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సౌజ్‌జోన్ ఏసిపి శ్రీ జి.వి.రమణమూర్తి, సూర్యారావుపేట ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణ, కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ శ్రీ చంద్రశేఖర్ మరియు సిబ్బంది నేర నియంత్రణ అవగాహన రథం ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళా సంబంధిత నేరాలు, ఈవ్‌టీజింగ్, పోర్త్ లయన్ మొబైల్ యాప్, మహిళా మిత్ర, బాలమిత్ర, వృద్దమిత్ర, డోర్ లాక్ మానిటరింగ్ సిస్థం మరియు ఈ మధ్య కాలంలో పోలీసు శాఖ వినూత్నంగా ప్రారంభించిన పోలీస్ వాటప్స్ నంబరు, ఇంటర్‌సెప్టర్ వాహనాలు మరియు ప్రజల భద్రత కోసం పోలీసు శాఖ అమలు చేస్తున్న వివిధ అంశాల గురించి అవగాహన కలిగించి ప్రజలను అప్రమత్తం చేయడం జరిగింది.

-- xx --